## క్లుప్తంగా

### నేడు గడప గడపకు మన ప్రభుత్వం

**పామూరు:** మండలంలోని ఇనిమెర్ల సచివాలయ పరిధిలోని గ్రామాల్లో బుధవారం గడప గడపకు మన ప్రభుత్వం నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ వి.శ్రీనివాసులు తెలిపారు. ఎమ్మెల్యే, టీటీడీ పాలకమండలి సభ్యుడు బుర్రా మధుసూదన్‌యాదవ్ ఆధ్వర్యంలో ఉదయం 7 గంటల నుంచి కార్యక్రమం ప్రారంభమవుతుందని, అన్ని శాఖల అధికారులు, వలంటీర్లు పూర్తి సమాచారంతో హాజరు కావాలని కోరారు.

### ఆక్రమిత భూముల వద్ద నిరసన

**పామూరు:** మండలంలోని ఇనిమెర్ల రెవెన్యూ పరిధిలోని నర్రమారెళ్ల గ్రామ సమీపంలో ఆక్రమణలకు గురైన భూముల వద్ద వైస్ ఎంపీపీ గంధ ఏసురత్నం ఆధ్వర్యంలో మంగళవారం ఆందోళన చేపట్టారు. గ్రామ సమీపంలోని భూములను గ్రామానికి చెందిన టీడీపీ నాయకుడు శ్రీనివాసులు ఆక్రమించుకుని బినామీల పేర్లపై పట్టాలు పొందారు. వగ్గంపల్లె, గుమ్మనంపాడు రెవెన్యూ గ్రామాల్లోసైతం దళితుల భూములు ఆక్రమణలకు గురయ్యాయన్నారు. పట్టాలు అక్రమమని గత తహసీల్దార్ ధృవీకరించారని, ఆక్రమణదారులపై చర్యలు తీసుకోవడంతో పాటు అక్రమ పట్టాలను తక్షణం రద్దు చేసి భూమిలేని పేదలకు సాగు కోసం భూములు ఇవ్వాలని డిమాండ్‌చేశారు.

### కేజీబీవీ పాఠశాలకు కుర్చీలు బహూకరణ

**పొన్నలూరు:** మండలంలోని మాలపాడు కేజీబీవీ పాఠశాలకు మూలేవారిపల్లె గ్రామానికి చెందిన ఉండ్రాళ్ల కొండయ్య, చెంచుపాలెం గ్రామానికి చెందిన గుడే ప్రసాద్ రూ.8 వేలు ఖరీదు చేసే 20 కుర్చీలను మంగళవారం బహూకరించారు. ఈ కుర్చీలను స్థానిక సర్పంచ్ సిరిగిరి శ్రీదేవి, వైఎస్సార్ సీపీ నాయకులు సిరిగిరి గోపాల్‌రెడ్డి చేతుల మీదుగా పాఠశాలకు అందించారు. దాతలకు ప్రత్యేకాధికారి ఎస్.సుభాషిణి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో సిబ్బంది, విద్యార్థినులు పాల్గొన్నారు.

### ఇంటర్మీడియెట్ కస్తూరిబాలో చేర్చండి

**వెలిగండ్ల:** ఇంటర్మీడియెట్‌లో విద్యార్థులను వెలిగండ్ల కస్తూరిబా పాఠశాలలో చేర్పించాలని ఎంపీడీఓ టి.సుకుమార్ అన్నారు. స్థానిక జెడ్పీ హైస్కూల్‌లో మంగళవారం ఎంపీడీఓ టి.సుకుమార్ క్యాంపెయిన్ నిర్వహించారు. తొలుత జెడ్పీ హైస్కూల్‌లో 10వ తరగతి పరీక్షలు రాసిన విద్యార్థుల జాబితా తీసుకున్నారు. ఉపాధ్యాయులు, సచివాలయ వెల్ఫేర్ అసిస్టెంట్లు, వలంటీర్లు విద్యార్థుల ఇళ్లకు వెళ్లి కస్తూరిబాలోని ఇంటర్మీడియట్‌లో చేర్పించాలని తల్లిదండ్రులకు సూచించారు. పాఠశాల ఎస్‌ఓ కొండమ్మ, హైస్కూల్ హెచ్‌ఎం విజయభాస్కర్‌రెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

### తాగునీటి ట్యాంక్‌ల్లో క్లోరినేషన్

**మర్రిపూడి:** మండలంలోని చిమట, గుండ్లసముద్రం, దుగ్గిరెడ్డిపాలెం వల్లాయపాలెం, కాకర్ల తదితర గ్రామాలల్లోని ఓవర్‌హెడ్, గ్రౌండ్ ఫ్లోర్ ట్యాంక్‌లను క్లోరినేషన్ చేయించినట్లు ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ జైపాల్ మంగళవారం తెలిపారు. మండలంలోని 33 గ్రామాలకు రామతీర్థం రిజర్వాయర్ నుంచి పైపులైన్ ద్వారా తాగునీరు అందిస్తున్నామన్నారు. అయితే వేసవి దృష్ట్యా తాగునీటి అవసరాలు అధికమైనందున మండలంలోని 18 ఓవర్ హెడ్‌ట్యాంక్‌లు, 6 గ్రౌండ్ ఫ్లోర్ ట్యాంక్‌లను తమ సిబ్బందితో విడతలవారీగా శుభ్రం చేయిస్తున్నట్లు వివరించారు. మర్రిపూడిలో ఏర్పాటు చేసిన మంచినీటి పథకం ద్వారా రోజుకు 2 లక్షల లీటర్లు శుద్ధి చేసి మండలంలోని 33 గ్రామాలకు తాగునీరు అందిస్తున్నామని పేర్కొన్నారు.

### ముస్లింలకు ఆత్మీయ విందు

**సింగరాయకొండ:** మండల కేంద్రంలోని ఈద్గామిట్ట వద్ద షాదీఖానాలో మంగళవారం వైఎస్సార్ సీపీ సీనియర్ నాయకుడు తాటిపర్తి చంద్రశేఖర్ ఆధ్వర్యంలో ముస్లింలకు ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. ముస్లింలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. పీడీసీసీబీ చైర్మన్ డాక్టర్ మాదాసి వెంకయ్య, పార్టీ వైద్య విభాగం రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ బత్తుల అశోక్‌కుమార్‌రెడ్డి, వైస్ ఎంపీపీ సామంతుల రవికుమార్‌రెడ్డి, పామర్తి మాధవరావు, షేక్ లియాఖత్, శీలం రాము, షేక్ పటేల్, షేక్ సలీంబాషా, సోమిశెట్టి సురేష్, జాన్ కిషోర్, సవళం కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

### ప్రతి ఒక్కరికీ ఆధార్ నమోదు చేయాలి



రికార్డులు పరిశీలిస్తున్న ఉషారాణి

**జరుగుమల్లి(సింగరాయకొండ):** ప్రభుత్వ పథకాలు పొందాలంటే ఆధార్ తప్పనిసరి అని, ఆధార్ లేనివారిని గుర్తించి కార్డు మంజూరు చేయాలని జీఎస్‌డబ్ల్యూఎస్ ప్రత్యేకాధికారి పి.ఉషారాణి సూచించారు. జరుగుమల్లి మండలంలోని చింతలపాలెంలో ఆధార్ నమోదు కేంద్రాన్ని, జరుగుమల్లి గ్రామ సచివాలయాన్ని మంగళవారం ఆమె తనిఖీ చేశారు. కార్యాలయ రికార్డులను పరిశీలించి, సేవల సంఖ్య పెంచాలని ఉద్యోగులకు సూచించారు. ఎంపీడీఓ పి.రామకృష్ణ, పంచాయతీ కార్యదర్శులు రామ్మోహనరావు, కిషోర్ పాల్గొన్నారు.

# పేదల సంక్షేమం, అభివృద్ధే లక్ష్యం

- అర్హతే ప్రామాణికంగా సంక్షేమ పథకాలు
- ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్ యాదవ్



సంక్షేమ పథకాల లబ్ధిపై తెలుసుకుంటున్న ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్ యాదవ్

**పామూరు:** రాష్ట్రంలోని పేద ప్రజల సంక్షేమం, అభివృద్ధే లక్ష్యంగా సీఎం వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి నేతృత్వంలోని వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం పనిచేస్తోందని ఎమ్మెల్యే, టీటీడీ పాలకమండలి సభ్యుడు బుర్రా మధుసూదన్‌యాదవ్ అన్నారు. మండలంలోని రావిగుంటపల్లె సచివాలయం పరిధిలో మార్కొండాపురం, అంకభూపాలపురం, నాసికాత్రయంబకం (సోమన్నపల్లి) గ్రామాల్లో మంగళవారం గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బుర్రా స్వయానా ఇంటింటికీ వెళ్లి గత నాలుగేళ్లుగా ప్రభుత్వం నుంచి వారు పొందిన వివిధ పథకాల లబ్ధి వివరాలను వివరించారు. అదేవిధంగా సచివాలయ సిబ్బంది పనితీరు, వలంటీర్ల పనితీరుపై లబ్ధిదారులతో చర్చించారు. ఈ సందర్భంగా కొందరు తమకు పింఛన్ వస్తూ నిలిచిపోయిందని ఎమ్మెల్యే దృష్టికి తేగా వెంటనే సచివాలయ సిబ్బంది, వలంటీర్లను పిలిపించి పింఛన్ నిలిపివేతకు కారణాలు తెలుసుకుని సాంకేతిక అంశాలను తొలగించి వెంటనే పింఛన్, ఇతర సంక్షేమ పథకాలు అందజేలా చూడాలని ఆదేశించారు. అదేవిధంగా మీ ప్రాంతంలో ఏవైనా సమస్యలు ఉన్నాయా అని, కాలనీలు మంజూరయ్యాయా, కట్టుకుంటున్నారా, బిల్లులు వచ్చాయా అని వివరాలు అడుగుతూ గడప గడపలో ప్రజలతో మమేకమయ్యారు. కొందరు స్థలం కోసం దరఖాస్తు చేసుకున్నామని త్వరితగతిన ఇప్పించాలని ఆయన దృష్టికి తేగా దరఖాస్తు చేసిన మూడు నెలల్లో స్థలం మంజూరు చేస్తారని దరఖాస్తుదారులకు భరోసానిచ్చారు.

**పండుగలా సాగిన గడప గడపకూ మనప్రభుత్వ కార్యక్రమం**

గడప గడపకూ మన ప్రభుత్వ కార్యక్రమం మార్కొండాపురం పంచాయతీ పరిధిలో పండుగలా సాగింది. కార్యక్రమానికి వచ్చిన ఎమ్మెల్యే బుర్రా, మండల నాయకులకు ప్రజలు పూలు, హారతులతో ఘనస్వాగతం పలికారు. సచివాలయ సిబ్బంది, వలంటీర్లు, పార్టీ నాయకులు గడప గడపకూ కార్యక్రమంలో పాల్గొనడంతో పాటు ప్రజలు తమ సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తేగా వెంటనే సమస్యలను పరిష్కరించాలని అధికారులను ఆదేశించడం, సమస్యలకు పరిష్కారం సూచించడంతో ప్రజల్లో ఆనందం నెలకొంది. కార్యక్రమంలో ఎంపీపీ గంగసాని లక్ష్మి, పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి గంగసాని హుసేన్‌రెడ్డి, కార్యవర్గ సభ్యులు కల్లూరి రామిరెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ పువ్వాడి రాంబాబు, సచివాలయ మండల కన్వీనర్ ఖాదర్‌బాషా, గట్లా విజయబాస్కర్‌రెడ్డి, సర్పంచ్ పుట్లూరి నారాయణరెడ్డి, రాగిపిండి బాలఅంకిరెడ్డి, మూల కోటిరెడ్డి, రాగిపిండి సత్యం, పెయ్యల రమణయ్య, మాదాల నాగేశ్వరరావు, పుట్లూరి అంబిరెడ్డి, మానం మల్లికార్జున, కాకర్ల శ్రీను, క్రిష్ణ, బింగి కొండయ్య, కామినేని నాగయ్య, గాజులపల్లి వెంకటేశ్వరరెడ్డి, సచివాలయ సిబ్బంది, వలంటీర్లు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యేను కలిసిన గోపాల్‌రెడ్డి



ఎమ్మెల్యే బుర్రాతో గోపాల్‌రెడ్డి

**కనిగిరి రూరల్:** ఎమ్మెల్యే, టీటీడీ పాలక మండలి సభ్యుడు బుర్రా మధుసూదన్ యాదవ్‌ను స్థానిక వైఎస్సార్ భవన్‌లో వైఎస్సార్ సీపీ దివ్యాంగుల విభాగం అధ్యక్షుడు దొంతిరెడ్డి గోపాల్‌రెడ్డి మంగళవారం కలిశారు. ఈ సందర్భంగా పార్టీ దివ్యాంగుల మండల కమిటీల ఏర్పాటు, తదితర అంశాలను చర్చించారు. అనంతరం ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్ యాదవ్ మాట్లాడుతూ త్వరలో పార్టీ దివ్యాంగుల విభాగం ఆధ్వర్యంలో జరిగే గడప గడపకు కార్యక్రమాన్ని జయప్రదం చేయనున్నట్లు తెలిపారు. గోపాల్‌రెడ్డి మాట్లాడుతూ దివ్యాంగుల హక్కులు, చట్టాలపై అవగాహన కల్పించేందుకు త్వరలో సదస్సులు ఏర్పాటు చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్, పార్టీ పట్టణ అధ్యక్షుడు రంగనాయకులరెడ్డి, సానికొమ్ము మధుసూదన్ రెడ్డి, భవనం కృష్ణారెడ్డి పాల్గొన్నారు.

# భక్తిశ్రద్ధలతో షబే ఖద్ర్ వేడుకలు

- కిటకిటలాడిన మసీదులు



ప్రత్యేక దువాలో ముస్లింలు

**కనిగిరి రూరల్:** రంజాన్ మాసంలో అతి ముఖ్యమైన రోజైన షబే ఖదర్ (జాగారం రాత్రి) ను ముస్లింలు మంగళవారం రాత్రి అత్యంత భక్తి శ్రద్ధలతో జరుపుకున్నారు. షబ్-ఏ-ఖద్ర్ (లైలతుల్ ఖద్ర్) సందర్భంగా నియోజకవర్గంలోని అన్ని మసీదుల్లో నూతన శోభ నెలకొంది. ముస్లింలంతా మసీదులకు వెళ్లి అల్లాహ్ సన్నిధిలో నమాజు చేస్తూ, ఖురాన్ చదువుతూ రాత్రంతా గడిపారు. షబే ఖదర్ రాత్రి తరావీహ్, వాజిబుల్ వితర్, నఫిల్, నమాజ్‌లు చదువుతూ రాత్రంతా దైవ కృపలో నిమగ్నమయ్యారు. ఈ సందర్భంగా మసీదుల్లో ఇమామ్‌లు, ముఫ్తిలు, మౌలానాలు బయాన్ చేశారు. అల్లాహ్ దీనుల కోసం దివ్య ఖురాన్‌ను భూలోకానికి పంపిన సందర్భాని, లైలతుల్ ఖద్ర ప్రాముఖ్యతను ఇమామ్‌లు వివరించారు. ప్రార్థనలు చేయడం, దివ్య ఖురాన్ గూర్చి తెలుసుకోవడం, చదవడం, ఎంతో పుణ్యకార్యం కావడంతో ముస్లింలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ప్రత్యేక నమాజులతో పట్టణంలోని మసీదులన్నీ కిటకిటలాడాయి. పట్టణంలోని అలీ మసీదులో జరిగిన ప్రత్యేక నమాజు, దువా కార్యక్రమాల్లో మున్సిపల్ చైర్మన్ ఎస్‌కే అబ్దుల్ గఫార్, పార్టీ ముస్లిం నాయకులు పాల్గొన్నారు. అలాగే పట్టణంలోని 13వ వార్డులోని పాతకమూరి వారి వీధి కొండ పైన నూతనంగా నిర్మించిన ఆయేషా మసీద్‌ను షబేఖదర్ సందర్భంగా ప్రత్యేక ప్రార్థనలతో ముస్లిం పెద్దలు ప్రారంభించారు.

# జనరంజకంగా జగనన్న పాలన



వేములపాడులో సంక్షేమ పథకాల జాబితా అందజేస్తున్న నేతలు



పీసీపల్లిలో ఇళ్లకు జగనన్న స్టిక్కర్లను అంటిస్తున్న నాయకులు



కనిగిరి 11వ వార్డులో పథకాలను వివరిస్తున్న నేతలు

**పామూరు:** అర్హతే ప్రామాణికంగా ఇంటింటా సంక్షేమ పథకాలు అందించిన ఘనత ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డికే దక్కిందని వైఎస్సార్‌సీపీ యూత్ మండల అధ్యక్షుడు, ఉపసర్పంచ్ యాదాల వెంకటసాయికిరణ్ అన్నారు. మండలంలోని అన్ని సచివాలయాల పరిదిలో మంగళవారం మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా పామూరులో నిర్వహించిన కార్యక్రమంలో నాయకులు ఇంటింటికి వెళ్లి వైఎస్సార్‌సీపీ అధికారంలోకి వచ్చిన తరువాత పేదలకు అందించిన సంక్షేమ పథకాలు వివరించారు. అదేవిధంగా టీడీపీ హయాంలో జన్మభూమి కమిటీలు ఏవిధంగా పథకాలను పేదలకు అందకుండా చేశాయో వివరించారు. సచివాలయ కన్వీనర్లు మంచికంటి మధు, సింగిల్‌విండో మాజీ చైర్మన్ చల్లా సుబ్బారావు, పిడుగు శ్రీను, ఓగూరి ఏడుకొండలు, వాయినేని రాఘవ, రాగిపాటి సుధాకర్, గద్దే శేషు, గుత్తి మాధవ పలువురు పాల్గొన్నారు.

**వెలిగండ్ల:** జనరంజకంగా సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి పాలన కొనసాగిస్తున్నారని మొగళ్లూరు, హుస్సేన్‌పురం ఎంపీటీసీ సభ్యులు పూనూరి స్వప్న, డి.జనార్దన్‌రెడ్డి అన్నారు. మండలంలోని మొగళ్లూరు, తమ్మినేనిపల్లి గ్రామాల్లో జగనన్నే మా భవిష్యత్ కార్యక్రమం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి నాలుగేళ్లలో సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అమలు చేసిన సంక్షేమ పథకాల గురించి వివరించారు. ప్రజల నుంచి అభిప్రాయాలను నమోదు చేసుకున్నారు. నాయకులు మోపూరి కోటేశ్వరరావు, ఆదినారాయణ, వెంకటేశ్వరరెడ్డి, గృహ సారథులు పాల్గొన్నారు.

**హనుమంతునిపాడు:** ప్రజా సంక్షేమమే వైఎస్సార్ ప్రభుత్వ ధ్యేయమని మాజీ ఎంపీపీ గాయం బలరామిరెడ్డి, మండల పార్టీ కన్వీనర్ యక్కంటి శ్రీనివాసులరెడ్డి అన్నారు. మండలంలోని వేములపాడు గ్రామంలో మంగళవారం జగనన్నే మా భవిష్యత్ కార్యక్రమం నిర్వహించారు. నాయకులు ఇంటింటికీ తిరిగి ప్రభుత్వం అందజేస్తున్న సంక్షేమ పథకాలు జాబితాను చదివి వినిపిస్తున్నారు. గత టీడీపీ ప్రభుత్వ హయాంలో దోపిడీని, ప్రస్తుత వైఎస్సార్ సీపీ ప్రభుత్వంలో సంక్షేమాన్ని వివరించారు. రైతు సంఘ మండల అధ్యక్షుడు శ్యామల సాంబిరెడ్డి, గృ హ సారథుల మండల కన్వీనర్ మద్ది తిరుపతయ్య, వైస్ ఎంపీపీ కొదమల బెంజి, సోషల్ మీడియా కో ఆర్డినేటర్ చెక్కా రాము, కన్వీనర్లు గుంటక రమణారెడ్డి, రామిరెడ్డి,చెక్కా చెన్నయ్య పాల్గొన్నారు.

**పీసీపల్లి:** ప్రజా సంక్షేమమే ధ్యేయంగా సీఎం జగన్‌మోహన్‌రెడ్డి పాలన కొనసాగిస్తున్నారని నాయకులు పేర్కొన్నారు. మండల పరిధిలోని లక్ష్మక్కపల్లి, పెదయిర్లపాడు, పీసీపల్లి, మారెళ్లలో జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమం నిర్వహించారు. ఎంపీపీ అత్యాల జవన్య, జెడ్పీటీసీ పెద్దిరెడ్డి లక్ష్మీకాంతం ఓకేరెడ్డి, మండల కన్వీనర్ గోపవరపు బొర్రారెడ్డి, మారెళ్ల సర్పంచ్ పరిమి వెంకట్రావ్ తదితరులు ఇంటింటికీ వెళ్లి సంక్షేమ పథకాల అమలు గురించి అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో దత్తాత్రిరెడ్డి, నరాల మధు, సర్పంచ్ చిలకమ్మ, దేవండ్ల కృష్ణ, బసవయ్య, మోహన్, బాస్కర్, రమణారెడ్డి ఉన్నారు.

**కందుకూరు రూరల్:** వైఎస్సార్ సీపీ ప్రభుత్వంలో ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలు అందుతున్నాయని ఎంపీటీసీ ఎం.ఝాన్సీ అన్నారు. మండలంలోని మహదేవపురం పంచాయతీ పరిధిలోని కాకిబంగారుపాలెం జగనన్నే మా భవిష్యత్ కార్యక్రమాన్ని నిర్వహించారు. సచివాలయ కన్వీనర్లు ప్రతి ఇంటికి వెళ్లిప్రజల అభిప్రాయాలను నమోదు చేసుకొని జగనన్నే మా భవిష్యత్ స్టిక్కర్లను ఇళ్లకు అంటించారు. సచివాలయ కన్వీనర్లు నర్రా వెంకటేశ్వర్లు, గుళ్లా రోశయ్య, బడుగు కళ్యాణి, నాయకులు బడుగు రోజాబాబు, మెండా నరశింగరావు, బడుగు అఖిల్, ఎం.వంశీ, పి.కామాక్షి, గృహ సారథులు పాల్గొన్నారు.

**కనిగిరి రూరల్:** ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి పాలనలో అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలు అందుతున్నాయని మున్సిపల్ చైర్మన్ ఎస్‌కే అబ్దుల్ గఫార్ అన్నారు. పట్టణంలోని 13,11 వ వార్డుల్లో మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. చైర్మన్ అబ్దుల్ గఫార్, కౌన్సిలర్ సయ్యద్ రిజ్వాన ఖాలక్, పార్టీ పట్టణ అధ్యక్షుడు రంగనాయకులరెడ్డి, డాక్టర్ రసూల్, కన్వీనర్లు, గృహ సారథులు ఇంటింటికీ తిరిగి సంక్షేమ పథకాలను వివరించారు. ప్రజా మద్దతు పుస్తకంలో పథకాల లబ్ధిని నమోదు చేశారు. కార్యక్రమంలో గృహసార ధులు సయ్యద్ నూర్, నాగరాజు, ఎం కొండయ్య, అఖిల్, మస్తాన్ షరీఫ్ పాల్గొన్నారు. 11వ వార్డు కాశిరెడ్డి కాలనీలో జరిగిన కార్యక్రమంలో బండారు తిరుపతయ్య, నాయకులు మల్లయ్య, శ్రీను పాల్గొన్నారు. 18వ వార్డులో వైస్ చైర్మన్ పులి శాంతి గోవర్దన్ మాట్లాడుతూ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో పార్టీలకతీతంగా సంక్షేమ ఫలాలు అందిస్తున్నట్లు చెప్పారు. వైస్ చైర్మన్ పులి శాంతి ప్రభుత్వ పథకాలను ప్రతి ఇంట్లో వివరించారు. కార్యక్రమంలో సిరుప వెంకట గోవర్ధన్‌రెడ్డి, కన్వీనర్లు బసిరెడ్డి పిచ్చిరెడ్డి, చెంచులు, జానీ, గ్యాస్ సందాని, ఎలికా రామకృష్ణా, దుర్గమ్మ, లక్ష్మీమోహన్, 2వ వార్డులో జరిగిన మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమంలో జేసీఎస్ టౌన్ కన్వీనర్, కౌన్సిలర్ వేల్పుల వెంకటేశ్వర్లు, మాజీ కౌన్సిలర్ షరీఫ్, తిమ్మయ్య, జ్యోతి, రంగయ్య, రమాదేవి, నాగూరమ్మ, అజయ్, రమేష్, వెంకటాద్రి, కిషోర్, కే జ్యోతి పాల్గొనగా, 17వ వార్డులో కౌన్సిలర్ దేవకి రాజీవ్, గృహ సారథులు, కన్వీనర్లు పాల్గొన్నారు.

# పెదపవనిలో ఆక్రమణలు తొలగించండి

- సబ్ కలెక్టర్ శోభిక



పెదపవనిలో ఆక్రమణలను పరిశీలిస్తున్న సబ్ కలెక్టర్ శోభిక

**లింగసముద్రం:** మండలంలోని పెదపవనిలో ప్రభుత్వ భూముల ఆక్రమణలు, బండిదారి ఆక్రమణలను తొలగించేలా చర్యలు తీసుకోవాలని కందుకూరు సబ్ కలెక్టర్ శోభిక తహసీల్దార్ సుధాకరరావును ఆదేశించారు. పెదపవనిలో ఆక్రమణకు గురైన భూములను, బండిదారి ఆక్రమణలను మంగళవారం ఆమె పరిశీలించారు. భూముల ఆక్రమణలు, స్మశానం చెరువు, డొంక భూములను కొందరు యథేచ్ఛగా సాగు చేస్తూ, డొంకదారిని ఆక్రమించారని స్పందనలో గ్రామస్తులు సబ్ కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. దీంతో సబ్ కలెక్టర్ ఆక్రమణకు లగు రైన భూములు పరిశీలించారు. రెవెన్యూ రికార్డుల ప్రకారం సర్వే చేసి తగిన చర్యలు తీసుకోవాలన్నారు. ప్రభుత్వ భూములను ఆక్రమించిన వారిపై చట్టపరమైన తగిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అనంతరం గ్రామంలో ఏర్పాటు చేసిన గ్రామసభలో గ్రామస్తుల నుంచి అర్జీలను స్వీకరించారు. గ్రామంలో సైడు కాలువలు పూడుపోయి మురుగు నీరు రోడ్లపై పారుతుందని చెప్పారు. వెంటనే సైడు కాలువల్లో పూడికను తొలగించాలని పంచాయతీ అధికారులను ఆదేశించారు. ఎంపీడీఓ శేషుబాబు, రెవెన్యూ సిబ్బంది, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# అనచెరువులో వ్యక్తి మృతిపై కేసు నమోదు

**సింగరాయకొండ:** పాతసింగరాయకొండ పంచాయతీ పరిధిలోని అనచెరువులో ఎస్టీ సామాజిక వర్గానికి చెందిన పాముల కోటయ్య(55) మృతి ఘటనపై వీఆర్‌ఓ పల్లెపాటి తిరుమల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు. వివరాలు.. సింగరాయకొండ ఎస్టీ కాలనీ సమీపంలోని అన చెరువులో చేపలు పట్టేందుకు వీఆర్‌ఏ బొద్దు నరసింహం, ఆయన కుమారుడు కలిసి నెల్లూరు జిల్లా కొండాపురం మండలం సాయిపేట గ్రామానికి చెందిన 12 మంది యానాదులను రప్పించారు. చేపలు పట్టే క్రమంలో పాముల కోటయ్యకు వల చుట్టుకుని నీట మునిగి మరణించాడు. కోటయ్య మృతదేహాన్ని ఆయన కుమారుడు స్వగ్రామానికి తీసుకెళ్లాడని వీఆర్‌ఓ ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నారు. కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై షేక్ ఫిరోజ్‌ఫాతిమా తెలిపారు. ఇదిలా ఉండగా స్థానిక రెవెన్యూ కార్యాలయంలో తహసీల్దార్ ఉష ఆదేశాల మేరకు మృతుడు కోటయ్య భార్య కోటేశ్వరమ్మ వాంగ్మూలాన్ని డీటీ తన్నీరు వెంకటేశ్వరరావు సమక్షంలో ఆర్‌ఐ తిరుమలరావు నమోదు చేశారు. అన చెరువులో చేపలు పడుతుండగా తన భర్త కోటయ్య గుండె నొప్పితో పడిపోయాడని, తన కుమారుడు ఒడ్డుకు చేర్చగా అప్పటికే చనిపోయాడని కోటేశ్వరమ్మ వాంగ్మూలంలో పేర్కొంది. కోటయ్య మృతిపై రెండు వేర్వేరు స్టేట్‌మెంట్లు నమోదు కావడంతో సమగ్ర విచారణ చేపట్టి దోషులను శిక్షించాలని ప్రజలు కోరుతున్నారు.

# చెరువులో అక్రమంగా మట్టి తవ్వకాలు



సింగరాయకొండ చెరువులో మట్టిని తరలిస్తున్న ట్రాక్టర్లు

- అడ్డుకున్న ఇరిగేషన్ అధికారులు

**సింగరాయకొండ:** మండలంలోని పాకల పంచాయతీ పరిధిలోని పాత చెరువులో అక్రమ మట్టి తవ్వకాలను కందుకూరు ఇరిగేషన్ డీఈ చెరియన్ మంగళవారం అడ్డుకున్నారు. పాత చెరువు కట్టను జేసీబీతో తవ్వి దారి ఏర్పాటు చేసుకుని మరీ ట్రాక్టర్ల సాయంతో మట్టి తరలిస్తుండగా స్థానికులు కొందరు ఇరిగేషన్ అధికారులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు డీఈ చెరియన్ తమ సిబ్బందితో కలిసి చెరువు వద్దకు వెళ్లి మట్టి తవ్వకాలను అడ్డుకున్నారు. రైతుల అవసరాల కోసం మట్టి తవ్వకాలు జరుపుతున్నామని ట్రాక్టర్ డ్రైవర్లు చెప్పడంతో అనుమతి తీసుకున్నాకే ఆ పనిచేయాలని సూచించారు. దీంతో ట్రాక్టర్ డ్రైవర్లు అనుమతి తీసుకుంటామని చెప్పి అక్కడి నుంచి వెళ్లిపోయారు.

# 956 పొగాకు బేళ్లు కొనుగోలు

**టంగుటూరు:** స్థానిక పొగాకు వేలం కేంద్రానికి టంగుటూరు, సాదువారిపాలెం, జరుగుమల్లి, వావిలేటిపాడు గ్రామాల రైతులు మంగళవారం 994 పొగాకు బేళ్లు తీసుకురాగా 956 కొనుగోలయ్యాయి. 40 బేళ్లను వ్యాపారులు తిరస్కరించారు. పొగాకు గరిష్ట ధర కేజీ రూ.200 కాగా, కనిష్ట ధర రూ.164, సరాసరి రూ.190.93 పలికింది. వేలంలో మొత్తం 17 మంది వ్యాపారులు పాల్గొన్నట్లు నిర్వహనాధికారి శ్రీనివాసరావు తెలిపారు.

# మర్రి చెరువు నీరు వృథా



తూములు ఎత్తడంతో వృథాగా పోతున్న నీరు

**సింగరాయకొండ:** స్థానిక మర్రి చెరువు తూములు అనధికారికంగా ఎత్తేయడంతో నీరు వృథాగా పోతున్నాయి. ప్రస్తుతం చెరువులో నీరు సమృద్ధిగా ఉన్నా ఎటువంటి వ్యవసాయ అవసరాలు లేవు. కానీ కొంతమంది ప్రబుద్ధులు చెరువులో చేపలు పట్టుకునేందుకు అనధికారికంగా తూములు ఎత్తడంతో నీరు వృథా అవుతున్నాయి. ఇంత జరుగుతున్నా ఇరిగేషన్ అధికారులు మాత్రం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారన్నారు. చెరువులపై ఇరిగేషన్ అధికారుల పర్యవేక్షణ కొరవడిందని, ఇకనైనా చెరువులో నీరు వృథాగా పోకుండా గట్టి చర్యలు చేపట్టాలని రైతులు విజ్ఞప్తి చేస్తున్నారు.

దీనిపై లస్కర్ రవిని వివరణ కోరగా.. తూములు ఎత్తిన విషయం తనకు తెలియదని తొలుత చెప్పారు. చెరువును పరిశీలించగా నీరు వృథాగా పోతుండటంతో తూమును మూశామని పేర్కొన్నారు. ఇందుకు కారకులైన వారిపై చర్యలు తీసుకుంటామన్నారు.

# ప్రకృతి సాగుతో ఆరోగ్యం, ఆదాయం

- ప్రకృతి వ్యవసాయాధికారి విజయలక్ష్మి



అవగాహన ర్యాలీ నిర్వహిస్తున్న ప్రకృతి వ్యవసాయాధికారులు

**టంగుటూరు:** మండలంలోని మర్లపాడు గ్రామంలో రైతు సాధికారిక సంస్థ ఆంధ్రప్రదేశ్ కమ్యూనిటీ నేచురల్ ఫార్మింగ్ ఆధ్వర్యంలో 2023–24కు సంబంధించి ప్రకృతి వ్యవసాయ వార్షిక ప్రణాళిక( ఖరీఫ్ యాక్షన్ ప్లాన్) నిర్వహించారు. ప్రకృతి వ్యవసాయంపై రైతులకు అవగాహన కల్పించేందుకు ర్యాలీ నిర్వహించారు. ప్రకృతి వ్యవసాయాధికారి విజయలక్ష్మి మాట్లాడుతూ.. ప్రిమూన్ డైసోయింగ్ విధానం, 365 రోజుల పెరటి తోటల పెంపకంపై అవగాహన కల్పించారు. వ్యవసాయంలో రసాయనిక ఎరువులు, పురుగు మందుల వినియోగంతో రైతులపై ఆర్థిక భారం పెరుగుతూ వచ్చిందని, దీని వలన సన్న, చిన్నకారు రైతులు నష్టపోతున్నారన్నారు. దీన్ని నిర్మూలించడానికి రాష్ట్రప్రభుత్వం ప్రకృతి వ్యవసాయాన్ని ప్రోత్సాహిస్తోందని చెప్పారు. ప్రకృతి వ్యవసాయ పద్ధతులతో ఆరోగ్యంతోపాటు ఆదాయం లభిస్తుందన్నారు. తక్కువ ఖర్చుతో పాటు అధిక దిగుబడి సాధించవచ్చన్నారు. ప్రకృతి వ్యవసాయ పద్ధతులతో పండించిన పంటలకు మార్కెట్‌లో రెట్టింపు ధర దక్కుతోందన్నారు. కార్యక్రమంలో ప్రకృతివ్య వసాయాధికారులు ఎల్1 వెంకట్రావు, వీఏఏ శ్రీనివాసరెడ్డి, ఐసీఆర్పీలు శృతి, మరియమ్మ, శ్రీనుబాబు, ఐబీ వలంటీర్ జ్యోత్స్న, రైతులు పాల్గొన్నారు.

### ఉపాధి హామీ పనుల్లో నాణ్యత పాటించాలి

**పొన్నలూరు:** గ్రామాల్లో ఉపాధి హామీ పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించాలని ఏపీఓ మాచర్ల పేర్కొన్నారు. మండలంలోని రావులకొల్లు గ్రామంలో ఉపాధి హామీ పనులను మంగళవారం ఆయన పరిశీలించారు. నేషనల్ మొబైల్ మానిటరింగ్ సిస్టం ద్వారా రోజూ రెండు దశల్లో పని ప్రదేశాల ఫొటోలు పంపాల్సి ఉందన్నారు. క్షేత్ర స్థాయిలో పని ప్రదేశాన్ని పరిశీలించి గ్రామాభివృద్ధికి ఉపయోగపడే పనులు చేయించాలని సిబ్బందికి సూచించారు.

### అగ్ని ప్రమాదాల నివారణే లక్ష్యం



ఫైర్‌మూవ్ డ్రిల్ నిర్వహిస్తున్న అగ్నిమాపక సిబ్బంది

**టంగుటూరు:** అగ్ని ప్రమాదాల నివారణే లక్ష్యంగా నిరంతరం కృషి చేస్తున్నట్లు టంగుటూరు అగ్నిమాపక కేంద్రం అధికారి రమణారెడ్డి పేర్కొన్నారు. మంగళవారం నాలుగో రోజు టంగుటూరు మండలం లోని ఐటీసీ, బీబీసీ, ఇతర పెట్రోల్ బంకుల్లో ప్రదర్శనలు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఫైర్‌మూవ్ డ్రిల్ ద్వారా ఫైర్ ఎక్సిస్టింగ్ విషర్స్ ఎలా ఉపయోగించాలో వివరించారు. పెట్రోల్ నింపే సమయంలో మొబైల్ ఉపయోగించరాదన్నారు. అగ్ని ప్రమాదాలు సంభవిస్తే డయల్ 101తో పాటు 08592242669, 9963733671కు ఫోన్ చేయాలని సూచించారు.